బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్యే పల్లా

గులాబీ దళపతిని కలిసిన 'తాటికొండ'

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 14 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదివారం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 3న బీఆర్ఎస్‌కు రాజయ్య రాజీనామా చేయగా అధినేత ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో కేసీఆర్ పిలుపు మేరకు తాటికొండ రాజయ్యతోపాటు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వరంగల్ లోక్‌సభ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి వెళ్లారు. కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కేసీఆర్ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిస్థితులపై రాజయ్యను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించడంతోపాటు పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని కేసీఆర్ సూచించినట్లు రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి అండగా నిలువాలని అధినేత కోరారని పేర్కొన్నారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో వేలేరు జడ్పీటీసీ చాడ సరిత, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌గఢ్, ధర్మసాగర్, వేలేరు, లింగాలఘనపురం మండలాల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేశ్, వారాల రమేశ్, జయపాల్‌రెడ్డి, మునిగల రాజు, నర్సింగరావు, బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షులు అక్కనపల్లి బాలరాజు, మహేందర్ రెడ్డి, ఏదునూరి వీరన్న, నాయకులు పొన్న రంజిత్, జనగామ యాదగిరి, కనకం గణేశ్, గొడుగు సంజీవ, ఒగ్గు రాజు, గాదె రాజు, మారెపల్లి ప్రసాద్, అక్కనపల్లి రాకేశ్, శాగ రమేశ్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌ను కలిసిన నాయకులు

జనగామ చౌరస్తా : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆదివారం జిల్లా కేంద్రానికి చెందిన నాయకులు తిప్పారపు విజయ్‌కుమార్, ఉల్లెంగుల సందీప్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని కేసీఆర్ ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. కేసీఆర్‌ను కలువడం తమకెంతో సంతోషంగా ఉందని వారు వివరించారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ సాకారం

జయంతి వేడుకల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పల్లా

రఘునాథపల్లి, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని కోమల్ల, ఇబ్రహీంపూర్, అశ్వరావుపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్లా మాట్లాడుతూ చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపిన అంబేద్కర్ సమాజంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో నాటి సీఎం కేసీఆర్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మాజీ మండల అధ్యక్షురాలు మడ్లపల్లి సునీత, నాయకులు గూడ కిరణ్, దొనికెల రమాదేవి, మడ్లపల్లి రాజు, బొంగు అయిలయ్య, ముక్క పరశురాములు, శాగ సురేశ్, గైని శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ నివాళులర్పించారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సైలు ఎం.సాయిప్రసన్నకుమార్, శ్రావణ్‌కుమార్, సిబ్బంది నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, జలగం కుమార్, అంజయ్య, భాస్కర్, డాక్టర్ రవిరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

నర్మెటలో నివాళులర్పిస్తున్న నాయకులు

బచ్చన్నపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మల్లేశం


స్టేషన్‌ఘన్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పేదల ఆశాజ్యోతి అంబేద్కర్

- ఘనంగా బాబాసాహెబ్ 133వ జయంతి వేడుకలు
- జిల్లావ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత, గిరిజన, బహుజన సంఘాల నివాళులు

జనగామలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 14 : అంటరానితనం, అస్పృశ్యతను రూపు మాపేందుకు జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జనగామలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ తన ముందుచూపుతో రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్-3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. సమాజంలోని దళిత, గిరిజన, బహుజన, మైనార్టీ వర్గాలతోపాటు అగ్రవర్ణాలలోని అణగారిన ప్రజలందరికీ రిజర్వేషన్ ఫలాలు కల్పించింది కూడా అంబేద్కర్ అని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పడంతోపాటు సెక్రటేరియట్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం అని గుర్తింపు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

నేటితరం అంబేద్కర్ జీవిత చరిత్రతోపాటు వారి రచనలను అధ్యయనం చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, వాంకుడోత్ అనిత, పేర్ని స్వరూప, దేవరాయ నాగరాజు, నర్మెట ఎంపీపీ గోవర్ధన్‌నాయక్, వడ్లకొండ మాజీ సర్పంచ్ బొల్లం శారద, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, గంగా భవానీ, మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పసుల ఏబేల్, బండ యాదగిరిరెడ్డి, రావెల రవి, కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, పానుగంటి ప్రవీణ్, రఘు ఠాకూర్, నర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా..

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ రిజ్వాన్‌బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఏవో వినోద్‌కుమార్, లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దళిత, గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ఎల్‌హెచ్‌పీఎస్, కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి, సామాజిక సామరస్యత, వివేకానంద సేవా సమితి, బీసీ, మైనార్టీ కుల సంఘాలతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, సీపీఎం, సీపీఐ, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత, గిరిజన ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ సీహెచ్ రాజమౌళి, డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్, కాసాని ఉపేందర్, మాచర్ల ఆశీష్, కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్, పొట్టబత్తిని భాస్కర్, జోగు ప్రకాశ్, గునిగంటి నరేశ్, భూమిగారి రాజేందర్, కీర్తి వీరేందర్, మేక బాల సిద్ధయ్య, దొంతుల శేఖర్, బత్తుల నరేందర్, నరేశ్, మహేశ్, రామకృష్ణ, గువ్వల రవి, జమాల్ షరీఫ్, అంకుషావళి పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వివిధ సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పల్లె ప్రభుదాస్, నాయకులు గడ్డం మల్లేశ్, ఎనుగుల వెలంగిణి, సురేశ్, పవన్‌కల్యాణ్, శోభన్‌బాబు, ఉదయ్, రాజు, నర్సయ్య, విజయ్, మహేశ్, నవీన్, శ్రీకాంత్, దయాకర్, నివాస్, జీవన్, భగత్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి జేరిపోతుల మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు చిలుమల అర్జున్, మండల అధ్యక్షుడు శ్రీరాముల కిషన్, ప్రధాన కార్యదర్శి మంగోల్ నవీన్, భాస్కర్, ఎంపీటీసీలు నల్లగోని పుష్ప, అల్వాల రాధ, కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్, అల్వాల ఎల్లయ్య, అల్వాల రమేశ్, గంధమాల కిష్టయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, సత్తయ్య, అల్వాల రాజు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండల కేంద్రంతో పాటు నెల్లుట్ల, కుందారం, కళ్లెం, వనపర్తి, జీడికల్, నేలపోగుల, వడిచర్లలోని అంబేద్కర్ విగ్రహాలకు వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కేమిడి యాదగిరి, వెంకటేశ్, నల్ల రాహుల్, కుంటి బీమయ్య, ఎడ్ల రాజు, నీలం మోహన్, మేడె తిరుమల్, పడిదె రాజశేఖర్, ఏదునూరి వీరన్న, మల్ల శ్రీశైలం, సాదం విజయమనోహర్, మంద శ్రీధర్, గాదెపాక విష్ణు, గట్టగల్ల శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సందెన రవీందర్, రాగల్ల ఉపేందర్, రాజశేఖర్, సోమరాజు, నల్ల ఉపేందర్, నరసింగ నరేశ్, రాంచందర్, బర్రె మల్లేశ్, నక్కవంశీ, సాయి పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ బస్వ సావిత్రితోపాటు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, నాయకులు కారుపోతుల భిక్షపతి, ఏల సుందర్, మరాఠి కొండయ్య, కృష్ణ, ఎల్లబోయిన గిరియాదవ్,తాటిపల్లి మహేశ్, చింత శ్రీను, పరశురాములు ఎల్లబోయిన మహేశ్, కంచర్ల నర్సయ్య, దుద్దుల యాదగిరి, అంబేద్కర్ యూత్ సభ్యులు గాదరి శ్రీకాంత్, చింత యాకన్న, ఉపేందర్, గుండె మహేందర్, రమేశ్, చింత నరేందర్, అశోక్, ప్రవీణ్, ఉప్పుల పరశురాములు, సామ్రాట్, జోగు ప్రదీప్, కిరణ్, జోగు సుధాకర్, చింత సోమేశ్, జలగం నరేశ్, గాదరి ప్రశాంత్ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆయా సంఘాల నేతలు రక్తదాన శిబిరాలతో పాటు అన్నదానం చేశారు. శామీర్‌పేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ మేకల కళింగరాజు, పెంబర్తిలో మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులుగౌడ్, ఎంపీటీసీల మూల రవిగౌడ్, యువజన నాయకుడు పాశం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బొల్లం శారద, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్ : నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గాదే పృథ్వీ నివాళులర్పించారు. తాటికొండలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గ్రామ పంచాయతీలో ఆర్డీవో డీఎస్ వెంకన్న నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కందుల రేఖా గట్టయ్య, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, కనకం స్వరూపాగణేశ్, బెలిదె వెంకన్న, అంబటి కిషన్ రాజు, గట్టు రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, మాజీ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ సర్పంచ్‌లు తాటికొండ సురేశ్‌కుమార్, పోగుల సారంగపాణి, బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్ మండలాల మాజీ అధ్యక్షులు అక్కనపల్లి బాలరాజు, మహేందర్ రెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, ఒగ్గు రాజు, మారపల్లి ప్రసాద్, సట్ల సురేశ్, పొన్నం రంజిత్, గొడుగు సంజీవ, దళిత సంఘాల నాయకులు యాదగిరి, ఏలియా, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో వివిధ పార్టీలు, దళిత, బహుజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. తమ్మడపల్లిలో ఎంపీపీ రడపాక సుదర్శన్, తిమ్మంపేటలో జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జఫర్‌గఢ్ : తిమ్మంపేటలో నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ బేబి

లింగాలఘనపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పాలకుర్తిలో నివాళులర్పిస్తున్న హనుమాండ్ల ఝాన్సీరెడ్డి


దేవరుప్పులలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ రూరల్ : పెంబర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఎన్నికల కోడ్ కాంగ్రెస్‌కు వర్తించదా..?

ఝాన్సీరెడ్డి తీరుపై ఎన్నికల కమిషన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

జనగామ, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా కాంగ్రెస్ పార్టీకి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల నిబంధనలు కేవలం బీఆర్ఎస్‌కే అమలు చేస్తూ కాంగ్రెస్‌ను చూసీచూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించగా, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అత్త హనుమాండ్ల ఝాన్సీరెడ్డి హాజరు కావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. మరోవైపు ఝాన్సీరెడ్డి ట్రస్ట్ పేర బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభించారని తెలిపారు. ఈ అంశాలను పొందుపరుస్తూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి విలేకరులకు తెలిపారు.

బాధితుడికి బాల్యమిత్రుల బాసట

శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 14 : రైలు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్న బాధితుడికి బాల్య మిత్రులు బాసటగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన సాంబారి శ్రీనివాస్ హైదరాబాద్‌లోని గార్మెంట్స్ కంపెనీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గత నెల 9న శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో ఇంటికి వస్తుండగా స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. ఈ ఘటనలో శ్రీనివాస్ రెండు కాళ్లు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు రూ. 83 వేలు పోగు చేసి ఆదివారం బాధితుడికి అందించారు. తన దయనీయ స్థితిని గమనించి ఆర్థికంగా ఆదుకున్న బాల్యమిత్రులకు బాధితుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాంబారి సత్యనారాయణ, మంగు వేద ప్రకాశ్, సముద్రాల సారంగపాణి, ఫసి, దొంతి వెంకటేశ్వర్లు, గట్టు మురళి, గట్టు మధు, చిలగాని విజయ్‌కుమార్, గట్టు శ్రీను, తిరుపతి, జక్కుల ప్రభాకర్, భువనేందర్ పాల్గొన్నారు.

కర్రలతో దాడిలో యువకుడి మృతి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలోని బాణాపురానికి చెందిన మతిస్థిమితం లేని బోయిని భాస్కర్ (22)పై శనివారం అర్ధరాత్రి ఆర్టీసీ బస్టాండ్ చౌరస్తా వద్ద కొందరు దాడి చేయడంతో మృతి చెందాడని అర్బన్ సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లికి చెందిన కుర్ర కళాధర్, కమలాకర్, చిర్ర కమలాకర్‌తోపాటు మరో నలుగురు జనగామ బస్టాండ్ వద్ద భాస్కర్‌పై ఫ్లెక్సీ కర్రలతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని వరంగల్‌లోని ఎంజీఎంలో చేర్పించగా మృతి చెందినట్లు సీఐ రఘుపతిరెడ్డి పేర్కొన్నారు. నిందితులపై మర్డర్ కేసు నమోదు చేశామని, మరో నలుగురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

కృష్ణాజిగూడెంలో మాట్లాడుతున్న రమేశ్‌నాయక్

'మారెపల్లి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- సన్నాహక సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరు, ఏప్రిల్ 13 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వరంగల్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేలా కార్యకర్తలు కృషి చేయాలని నాయకులు కోరారు. ఆదివారం చిల్పూరు మండలం క్లస్టర్-4లోని కృష్ణాజిగూడెంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి క్లస్టర్ ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, పార్టీ మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి, నియోజకవర్గ కో- ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి హాజరయ్యారు. రమేశ్‌నాయక్ మాట్లాడుతూ కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలుపొందిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. అయినా బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదని, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌స, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ క్లస్టర్ ఇన్‌చార్జి బాబురెడ్డి, మాజీ అధ్యక్షుడు మచ్చ మల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, సాధం విష్ణు, సాధం రఘు, రాజశేఖర్‌రెడ్డి, కర్ర మల్లారెడ్డి, సాధం గట్టు మల్లు, గిరబోయిన లింగన్న, యాదగిరి, మల్లం రవి, బుస్సా యాదగిరి, మల్లేశ్, గద్ద రాజు, నునావత్ బాలు పాల్గొన్నారు.

గడ్డం జలంధర్‌కు జాతీయ పురస్కారం

జలంధర్‌కు పురస్కారం అందిస్తున్న అతిథులు

పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 14 : మండలంలోని దర్దేపల్లికి చెందిన ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు గడ్డం జలంధర్‌కు ఉగాది మహానంది జాతీయ పురస్కారం లభించింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో ఆదివారం ఉగాది మహానంది జాతీయ పురస్కారాలు ప్రదానం చేశారు. జలంధర్ కు అవార్డుతోపాటు మహానంది మెడల్‌ను ముఖ్యఅతిథి దైవజ్ఞశర్మ అందించి సత్కరించారు. ఈ సందర్భంగా జలంధర్‌కు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో కత్తితో దాడి

తీవ్రంగా గాయపడి వృద్ధురాలు మృతి

జఫర్‌గఢ్, ఏప్రిల్ 14: కుటుంబ కలహాలతో కత్తితో దాడి చేయగా వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని ఉప్పుగల్లులో శనివారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగల్లుకు చెందిన మామిళ్ల ఎల్లమ్మ(65), మామిళ్ల రజిత అత్తాకోడళ్లు. శనివారం రాత్రి వీరు గొడవపడ్డారు. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన రజిత చిన్న కుమారుడు (మైనర్) కత్తితో ఎల్లమ్మపై దాడి చేసి ఛాతీలో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై రవి తెలిపారు. మృతురాలి భర్త మామిల్ల ఐలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు

బచ్చన్నపేట, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. అపూర్వ సమ్మేళనానికి నాటి ఉపాధ్యాయులు బ్రహ్మచారి, ఆంజనేయులు, రమేశ్, చంద్రశేఖర్‌రావు, పారిజాతం, శంషోద్దిన్ హాజరుకాగా వారికి పూర్వ విద్యార్థులు పాదాభివందనం చేసి ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దొంతుల ప్రవీణ్, రాజు, లక్కిరెడ్డి రాజు, దేవరకొండ రమేశ్, రాగీరు సత్యనారాయణ, డాక్టర్ నవీన్, సోము, గుంటిపల్లి పరమే